BHARATH SAMACHAR DIGITAL

23, జనవరి 2026, శుక్రవారం | భారత్ సమాచార్

# విజ్ఞాన్‌లో వసంత పంచమి వేడుకలు.. అక్షరాభ్యాసం




**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా**: మాఘశుద్ధ పంచమి శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకుని మండల కేంద్రం ఇనుగుర్తిలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.

ముందుగా చదువులతల్లి సరస్వతి దేవికి బ్రాహ్మణోత్తమునిచే ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి స్కూల్ టీచర్స్ తో కలిసి పూజలు చేయించారు. అనంతరం చిన్నారులకు విద్యాభ్యాస శ్రీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చదువంటే భయం కాదు మీ భవిష్యత్తుకు మార్గం చూపే వెలుగు అని చెప్పారు. విజ్ఞాన్ హైస్కూల్లో ప్లేవే పద్ధతిలో బోధించడం వల్ల విద్యార్థులు సులభంగా, ఉత్సాహంగా, కచ్చితత్వంతో నేర్చుకుంటున్నారని అందుకే తల్లిదండ్రులు విద్యార్థులు ఆకర్షించబడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.